

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 315 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 12, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# గంజాయి గమత్తు!



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






మద్యం మత్తు మనిషి చిత్తూ..
మద్యం మత్తును మహాగమ్మత్తుగా..
అనుభవిస్తున్న యువత
యువత జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి
గంజాయి స్తావరాలను నిర్మూలించండి
11 ఏండ్లలో కోట్ల మంది యువత గంజాయికి అలవాటు పడ్డారు
ప్రభుత్వాల పనితనం యువతను కాపాడలేకపోవడంలో తెలిసిపోతుంది
ఎక్కువగా కాలేజీ యువత గంజాయిని ఆస్వాదిస్తున్నారు
యువత నాశనాన్ని కోరుకుంటున్న ప్రభుత్వాలు
చదువు కన్నా వేగంగా విస్తరిస్తున్న గంజాయి డ్రగ్స్ మాఫియా
నైట్ పార్టీలలో రెచ్చిపోతున్న డ్రగ్స్ మాఫియా
తెలంగాణ యువత రక్షణకు మార్గాలు వేస్తున్న రాష్ట్ర డీజీపీ
మద్యం మత్తులో మృగాలు డ్రగ్స్ మత్తులో డేంజర్ గాళ్లు తయారవుతున్నారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

దేశంలో డ్రగ్స్ మత్తుమందు అనే మహమ్మారి ప్రమాదకరమైన వ్యాధుల కన్నా భయంకరంగా తయారైందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. దేశంలో యువత ఎక్కువ శాతం డ్రగ్స్ కు అలవాటు పడుతూ యుక్త వయసులో జీవితాలను నాశనం చేసుకోవడం దేశవ్యాప్తంగా చూస్తున్నామని తెలిపారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రమాద సంస్థలలో డ్రగ్స్ కంపెనీలు గంజాయి పెంపకాల స్థావరాలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని దుయ్యపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ పత్రిక సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పోలీస్ శాఖను బలోపేతం చేయ డానికి పలు రకాల సూచనలు చేయడం విశ్వాసనీయమన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన క్రిమినల్ కేసులలో సైబర్ నేరాలు మొదటి స్థానంలో ఉండడం గమనించవలసిన

- మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టే ఆదేశాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా హైకోర్టు ఆదేశాల ప్రతులు అందుబాటులోకి రావడంతో వాటిని సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు సోమవారం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ ఎల్ పి) దాఖలు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై సమీక్ష నిర్వహించి, బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేసినట్లు సమాచారం. హైకోర్టు స్టే ఉత్తర్వులను ఎత్తివేయించుకోవడానికి సీనియర్ అడ్వకేట్లతో సమగ్రంగా వాదనలు వినిపించాలని సీఎం ఆదేశించారు. ఇక ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ దశలో హైకోర్టు జోక్యం తగదని ప్రభుత్వం సుప్రీం కోర్టులో వాదించే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం బీసీ జనాభాపై సర్వే నిర్వహించి, 57.6 శాతం బీసీ జనాభా ఉన్నందున 42 శాతం రిజర్వేషన్‌లు సముచితమని వాదించనుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన బీ. మాధవరెడ్డి మరియు మరొకరు ఇప్పటికే సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఎవరైనా అప్పీలు దాఖలు చేస్తే తమ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వవద్దని వారు కోర్టును కోరారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి న్యాయపోరాటానికి దారితీస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ వర్గాలు, బీసీ సంఘాలు దీనిపై ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి.

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

7



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారు: మల్లు భట్టివిక్రమార్క

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్
నవీన్ యాదవ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన మల్లు భట్టివిక్రమార్క
ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలని ఆకాంక్ష



3

## వీసీ సజ్జనార్‌ను కలిసిన మెగాస్టార్ చిరంజీవి

నాలుగేళ్ల పాటు టీజీఎస్ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్
ఇటీవల హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్
పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన చిరంజీవి

జై భీమ్ న్యూస్, హైదరాబాద్

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు నాలుగేళ్ల పాటు టీజీఎస్ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్ ఇటీవల హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిరంజీవి సజ్జనార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇరువురు కలిసి పలు అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. గతంలో సైబరాబాద్ సీపీగా సజ్జనార్ పనిచేసిన సమయంలో, కరోనా వ్యాప్తి అధికంగా ఉన్నప్పుడు ప్లాస్మా దానం యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఇరువురు కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో సజ్జనార్ మళ్లీ పోలీస్ యూనిఫామ్ ధరించడంతో చిరంజీవి ఆయనను కలిసి అభినందించారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# గంజాయి గమ్మత్తు

మొదటి పేజీ తరువాయి

విషయం అన్నారు.ఎక్కువగా చదువుకున్న యువత డ్రగ్స్ కు గంజాయికి అలవాటు పడటం వల్ల మద్యానికి బానిసై సాంకేతిక పరిజ్ఞాన పరిపక్వతతో సైబర్ క్రైమ్స్ సంబంధించిన దొంగతనాలకు అలవాటు పడుతున్నారని అన్నారు.నైట్ పార్టీలు రేవు పార్టీలు వెల్కమ్ ఫేర్వెల్ లాంటి పార్టీలు యువతను ఊహించని తప్పుడు మార్గంలోనికి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు.హైదరాబాద్ పబ్ కల్చర్ ముంబాయి పబ్ కల్చర్కు డిల్లీ,బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్,రాజస్థాన్, హర్యానా జార?ండ్,మొదలగు రాష్ట్రాలలో మద్యం డ్రగ్స్ గంజాయి వ్యాపకాలు ఎక్కువగా పెరిగిపోతున్నాయని దానివల్ల దేశ ఉనికి దెబ్బతింటుందని అన్నారు.దేశంలో మత కల్లోలాలు మతానికి సంబంధించిన గొడవలు లేనప్పుడు ఇంతగా డ్రగ్స్ గాని గంజాయి గాని మద్యం గాని ఎక్కువగా వ్యాప్తి చెందలేదని గుర్తుకు చేశారు.దేశం ప్రభావితం అవడం అంటే దేశ ప్రజల ఉనికి దేశ యువత ఉనికి కాపాడబడాలి గాని పురాతన అలవాట్లను మరల ముందుకు తీసుకువచ్చి దేశాన్ని నాశనం చేయడం రాష్ట్రాలను ప్రభావితం చేయడం బలవంతపు పరిపాలనను అవలంబించవలసిందిగా రాష్ట్రాలకు వ్యక్తిగత హుకుం జారీ చేయడం గమనిస్తుంటే దేశ ప్రజల భవిష్యత్తుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం రక్షణ బాధ్యత లేదని స్పష్టంగా తేలిపోతుందన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు డ్రగ్స్ సంస్థలను పెంచి పోషించడం అంతర్గత వ్యక్తిగత అభివృద్ధిలో భాగంగా భావిస్తుండడం విచారకరమన్నారు.సైన్స్ పరిశోధనలు బలోపేతం చెందాల్సిన ప్రతి చోట డ్రగ్స్ కేంద్రాలు, గంజాయి కేంద్రాలు, మద్యం వ్యాపకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిని దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రభుత్వాలు గుర్తించకపోవడం గమనించదగ్గ విషయమై ఉందన్నారు.సైన్స్ పరిశోధన కేంద్రాలకు బదులుగా డ్రగ్స్ కేంద్రాలు పెరిగిపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.ఆశించిన స్థాయిలో ప్రభుత్వాలు గంజాయి డ్రగ్స్ ను నియంత్రించకపోవడం బాధాకరమన్నారు.ఫ్యాషన్ కల్చర్ లో మునిగి తేలుతున్న యువతను చక్కదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన లేదా అంటూ నిలదీశారు.దేశవ్యాప్తంగా ఆడ, మగ తేడా లేకుండా అందరూ సమపాల్లుగా మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని అన్నారు.దీనివల్ల దేశంలో యువత ఓయో రూముల బాటలు పడుతూ దేశ సంస్కృతిని దిగజార్చడమే కాకుండా వ్యాపారస్తులకు లబ్ధి చేకూరుస్తూ దేశస్థాయి నాయకులు ఆశిస్తున్న ఆలోచనలకు అనుగుణంగా అనుకున్న స్థాయిలో దేశ పరిస్థితులను దిగజారుస్తున్నారన్నారు.30 శాతం యువత సోషల్ మీడియా రీల్స్ చేయడానికి అలవాటు పడి అక్కడే ఆగిపోతున్నారన్నారు.మరో 30 శాతం దేశ ప్రజలు సోషల్ మీడియాలో షేర్ చేసే బూతు పురాణాలను పెంపొందిస్తున్నారని ఇదంతా కేవలం మద్యం మత్తులో డ్రగ్స్ మత్తులో గంజాయి మత్తులో జరిగేవిగా గుర్తించాలన్నారు.మరో 30 శాతం సోషల్ మీడియా రాజకీయ పార్టీలకు ప్రభావితులై ఆయా పార్టీల అభిమాని సోషల్ మీడియాలో పెంచి పోషిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారు అని తెలిపారు.మిగతా 10 శాతం సోషల్ మీడియా దేశంలో జరుగుతున్న ప్రమాదాలను దేశాన్ని పునర్ నిర్మించాలని సందేశవంతమైన సమాచారం అంతమైన ఆలోచనయుద్ధమైన నిజాయితీతో కూడిన విషయాలను సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు తెలియజేస్తూ ఎక్కడ లేని అవమానాలను భరిస్తున్నారన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తుంటే యువత చదువులకన్నా డ్రగ్స్ కల్చర్ కే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు.యువత నాశనాన్ని కోరుకుంటున్న ప్రభుత్వాలను చూస్తుంటే దేశాన్ని ఎటువైపు పాలిస్తున్నారో పొంతన లేకుండా పోతుందన్నారు.ఒకవైపు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను భారత రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఆచరిస్తూ అమలుపరుస్తూ అవలంబిస్తున్న ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా రైతు నల్ల చట్టాలను అమల్లోనికి తీసుకొచ్చి సంవత్సరాల తరబడి రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వాలు రైతుల కళ్ళల్లో ఆనందాలను చూడాలని కల్లిబొల్లి మాటలు మాట్లాడడం చూడ విచారంగా ఉందన్నారు.అదేవిధంగా యువతకు ఉజ్వల భవిష్యత్తును తీసుకురావడం కోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వాలు మాట్లాడుతుండడం ఒకవైపైతే దేశ యువత దారి ఎటు మళ్లిస్తున్నారో ప్రస్తుతం దేశ పరిస్థితులను చూస్తే తెలిసిపోతుందన్నారు.ఉద్యోగాలు లేక నోటిఫికేషన్లు రాక కల్పించబడుతున్న ఉద్యోగాలను అమ్మకానికి పెట్టుకుంటూ దేశ యువతను బాగుపరుస్తామని ప్రభుత్వాలు మాట్లాడుతుండడం వినడానికే వింతగా ఉందన్నారు.మానవజాతి లక్షణాలకు భిన్నంగా విలక్షణాలను పెంపొందించడం గొప్పతనంగా భావిస్తుండడం సిగ్గుచేటు అన్నారు.ప్రతి ప్రాంతంలో గంజాయి మత్తులో యువత ఏం చేస్తున్నారో ఎటు తోచడం లేదన్నారు.రాత్రైతే మందలీయ వషపడడం లేదని తాగుడు ఊగుడు దంచి కొట్టుడు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు.బాధ్యతకు దూరంగా జీవిస్తున్న యువత ప్రాణాలకు విలువ లేకుండా చేస్తుండడం భయం బాధ లేకుండా తిరుగుతుండడం వికృత చేష్టల్లో భాగమన్నారు.ఫార్మ కేంద్రాలన్నీ డ్రగ్స్ కేంద్రాలుగా పేరుగాచుతున్నాయని డ్రగ్ ఇన్స్పెక్టర్స్ ఫార్మా కంపెనీలలో ఫార్మా సెంటర్ల నిర్మాణాలలో పారదర్శకతను మరుస్తుండడం వల్లే డ్రగ్స్ కేంద్రాలు పెరిగిపోతున్నాయని క్షేత్రస్థాయిలో విమర్శించారు.టైం లేదు ఏం లేదు నడిరోడ్డుపై వీరంగం చేయడమే జీవితంల భావిస్తున్నారని దానిని ప్రభుత్వాలు ఎక్కువ స్థాయిలో పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు.ప్రభుత్వాలకు యువత ఆరోగ్యాలపై ప్రజల ఆరోగ్యాలపై ఎందుకు శ్రద్ధ లేదని నిలదీశారు.ఒకవైపు దేశంలో పలుచోట్ల ఎన్నికలు నిర్వహించబడాల్సి ఉంటుండగా కొత్త మద్యం టెండర్లకు పిలుపునిస్తూ ప్రభుత్వాలు ప్రజల జీవితాలను నాశనం చేయడానికి పూనుకుంటున్నట్లుగా కనిపిస్తుంది అన్నారు.ఎన్నికలవేళ యువత ఆగడాలకు హద్దులు లేకుండా పోతుండడం ఎన్ని వికృత చేష్టలకు, ఎన్ని దారుణాలకు ఒడిగట్టబడుతుందో గమనించవలసిన వారమై ఉండాలన్నారు.ముందస్తుగా బ్రాండ్ షాపుల టెండర్లకు అవకాశాలు కల్పించడం కూడా వాటి కోసమేనని భావించాల్సి ఉంటుందన్నారు.ప్రస్తుత భారతదేశం భవిష్యత్తు నిర్మాణాన్ని సాధించింది తక్కువ సాధించాల్సింది ఎంతో ఉందని.దాన్ని సాధించడం ఏమో గాని యధా రాజా తదా ప్రజా అన్నట్లుగా దేశ పాలన సాగుతుందన్నారు.ప్రజల విశ్వాసంతో ప్రభుత్వాలకు పని లేకుండా పోవడం కేవలం అధికారాలు ఉన్నాయనే భ్రమలో మాత్రమే ప్రభుత్వాలు ఆలోచన రాహిత్యంగా పరిపాలనలు చేస్తున్నాయని విమర్శిస్తుండడంతో పాటు వెనుకబడిపోతున్న భారతదేశాన్ని ముందుకు నడిపించాలంటే దేశవ్యాప్తంగా ప్రబలిపోతున్న డ్రగ్స్ గంజాయి మద్యం జ్ఞాపకాలను వీలైనంత త్వరగా నిర్మూలిస్తేనే దేశ భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేయబడతాయని అప్పుడే దేశ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని ప్రభుత్వాలకు గుర్తుకు చేశారు



# అంబాల ఆరోగ్య కేంద్ర సమస్యలపై చర్యలకు హామీ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్పందన**

**హన్మకొండ జిల్లా (అంబాల) జై భీమ్ న్యూస్**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ మందిరం) లో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల సమస్యలు, విద్యుత్ లోపం, తాగునీటి సమస్యలు వంటి అంశాలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యలను సమీక్షించి, ఈ నెల చివరి నాటికి తగిన చర్యలు తీసుకొని కేంద్రంలో సమగ్ర ఆరోగ్య వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డిఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ – అంబాల ఆరోగ్య కేంద్రంలో ఉన్న లోపాలను గుర్తించాం. అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు అందించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. ఈ నెల చివరి నాటికి అన్ని సమస్యలను పరిష్కరించి, పూర్తి స్థాయి ఆరోగ్య సేవలు అందించేలా చూస్తాం అని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ తో చర్చించి, విద్యుత్ సరఫరా, తాగునీటి సమస్య, సిబ్బంది నియామకంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరతామని కూడా తెలిపారు. ప్రజలు అంబాల ప్రాంతంలో ఆరోగ్య సేవల అందుబాటుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. డిఎంహెచ్ఓ హామీతో ఆ ప్రాంత ప్రజల్లో కొంత ఊరట నెలకొంది.

# బానిసత్వం వదిలేద్దాం.. రాజకీయ అధికారం చేపడదాం

**జనరల్ సీట్లన్నిటిలో బీసీలు పోటీ చేయాలంటూ నాయకుల పిలుపు**

**ఐక్య ఉద్యమాల ద్వారానే రిజర్వేషన్ల సాధన సాధ్యమని స్పష్టం**




**హన్మకొండ జై భీమ్ న్యూస్**

ఆధిపత్య కులాల ఆధిపత్యానికి ఇక తెరదించాలని, బహుజనులే తెలంగాణ పాలకులవ్వాలని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో, బీసీ చైతన్య వేదిక మరియు ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో "బీసీ రిజర్వేషన్లు %-% ఉద్యమ కార్యాచరణ" అనే అంశంపై హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి బీసీ చైతన్య వేదిక ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, వీసీకే పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, బీసీ ఇంటెలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ం ఆధిపత్య కులాల పార్టీలు ఇచ్చే రిజర్వేషన్లు మన హక్కులు కావు. బహుజనులు తమ ఓటు శక్తిని తమకే వినియోగిస్తే జనరల్ సీట్లలో సైతం బీసీలు గెలుస్తారు" అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలా బీసీ రిజర్వేషన్ల కోసం కూడా విద్యార్థులు, ఉద్యోగులు, న్యాయవాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఓట్లు వేసి అధికారాన్ని ఆధిపత్య కులాల చేతుల్లో పెట్టి, మళ్లీ హక్కుల కోసం వారిని అడగడం ఎందుకు? అని ప్రశ్నించారు. అన్ని పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని, రిజర్వేషన్ల కోసం పార్టీలకు అతీతంగా ఒక ఐక్య ఫ్రంట్‌గా ఏర్పడి ఉద్యమాన్ని బలపరచాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి క్రాంతికుమార్, చాపర్తి కుమార్ గాడ్గే, గొల్లపల్లి వీరస్వామి, బక్కి యాదగిరి, సోమిడి అంజన్ రావు, వేణుమాధవ్, ధర్మపురి రామారావు, తిరుపతి, నూర సంపత్ పటేల్, జంగిలి శ్రీనివాస్, పెండెల సంపత్ పటేల్, శ్రీధర్ రాజు, నలిగింటి చంద్రమౌళి, సాయిబాబా, కేడల ప్రసాద్, మధుపాక ఎల్లన్న, సూత్రపు అనిల్, రావులకారు వెంకటేష్, ఐతం నగేష్, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, రాచకొండ ప్రవీణ్ కుమార్, కందగట్ల సుధాకర్, అల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ కూడా కొరినీ లాగా పోరాడుతున్నారు

**న్యూఢిల్లీ,అక్టోబర్11(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుతం ఎవరి నోట విన్నా నోబెల్ శాంతి బహుమతి గురించే చర్చ నడుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ నోబెల్ శాంతి పురస్కారం ఈ ఏడాది వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోను వరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరియా కొరీనా తమ దేశంలో రాజ్యాంగ హక్కుల కోసం పోరాడినందుకు ఆమెకు నోబెల్ బహుమతి ఇచ్చారని ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ తెలిపారు. అమెలానే ఇప్పుడు మన దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతు న్నారని పేర్కొన్నారు. 'రాజ్యాంగ హక్కుల కోసం పోరాడినందుకు వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలికి ఈ ఏడాది నోబెల్ శాంతి లభించింది. భారత్‌లో రాజ్యాంగాన్ని కాపాడే పోరాటానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారు' అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. ఆయనకు కూడా శాంతి పురస్కారం ఇవ్వాలని పరోక్షంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కొరీనా మచాడో, రాహుల్ ఉన్న ఫొటోలను ట్వీట్‌కు జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది.

# డాక్టర్ కట్ట పద్మజకు ఉత్తమ అధ్యాపక అవార్డు









**సాంకేతిక పరిజ్ఞాన ప్రతిభకు కొదవలేని అధ్యాపకురాలు**

**విద్య బోధనలో అత్యంత పరిజ్ఞాన వంతురాలు**

**విద్యార్థులకు సేవలందించడంలో నేటి దినాల్లో మేటి అధ్యాపకురాలు**

**ఉన్నత స్థాయి అవార్డుకు అత్యున్నత స్థాయి అర్హురాలు**

**డాక్టర్ పద్మజాను అభినందించిన సాంకేతిక మేధావులు**

**కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రతిభావంతురాలు డాక్టర్ కట్ట పద్మజా**

**హనుమకొండ జై భీమ్ న్యూస్**

విద్య బోధనలు విద్యా పరిశోధనలు క్రమశిక్షణతో కూడిన సర్వీసు వ్యక్తిగత అవార్డులకు ఎంపిక చేయబడడంలో దోహదపడగలవని కాకతీయ విశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల సిఎస్సి విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ కట్టా పద్మజా 27 సెప్టెంబర్ 2025న ఇంటర్నేషనల్ అవార్డు సెర్మని కాన్ఫరెన్స్ అండ్ ఉమెన్ రీసచర్చ్ పాండిచ్చేరి ఇండియా కాన్ఫరెన్స్ లో పాల్గొన్న డాక్టర్ పద్మజాను ఉత్తమ అధ్యాపకురాలుగా ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయంగా పరిగణించాలి.ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండో ఏషియన్ అలాన్ టర్నింగ్ డిస్టింగ్విష్డ్ ఫ్యాకల్టీ అవార్డు 2025 కు ఉత్తమ అధ్యాపకురాలుగా ఎంపిక కావడం సోచనీయం.ఇలాంటి ఉత్తమ అవార్డులకు ఎంపిక కావడంలో దోహదపడిన తన విద్య అర్హతలు విద్య బోధనలు క్రమశిక్షణతో కూడిన పరిపాలన అన్నీ కలిపి అందించుటకు ఎక్కడ చిన్న లోపాలను కనపరచకుండా ఉన్నత స్థాయి విద్యలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే పట్టుదల కృషి కలిగినటువంటి మృదుశీలురాలు సహృదయభావస్తులు ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధిని విద్యార్థుల జీవిత లక్ష్యాలను పెంపొందించాలనే ఆలోచన భావాలు కలిగిన ఉత్తమ అధ్యాపకురాలు డాక్టర్ కట్టాపద్మజాకు అవార్డు రావడం విశ్వవిద్యాలయ మేధావులే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బంధువులు స్నేహితులు కుటుంబీకులు పలువురు పరిశోధకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

**వ్యక్తిగత వివరాలు ...విద్యా బోధన అర్హతలు..**

కాకతీయ విశ్వవిద్యాలయం కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 2010లో నియమించబడిన డా. కట్ట పద్మజా అకడమిక్ రంగంలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకురాలు. సుమారు పదిహేనేళ్లకు పైగా బోధన అనుభవం కలిగిన ఆమె ఇప్పటివరకు ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజ్, సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్, నిష్ఠిత ఇంజనీరింగ్ కాలేజ్, సెంట్ పియస్ డిగ్రీ ,పీజీ కాలేజ్ (హైదరాబాద్) లలో అసోసియేట్ ప్రొఫెసర్, లెక్చరర్‌గా సేవలందించారు. డా. పద్మజా ఓస్మానియా యూనివర్సిటీ నుండి డేటా మైనింగ్‌లో పీహెచ్.డీ పూర్తి చేశారు (2022). అదేవిధంగా ఎంసిఏ (1996), ఎంటెక్ (సిఎస్ఈ 2006) అర్హతలు పొందారు. కంప్యూటర్ సైన్స్‌లో సి, సి ప్లస్ ప్లస్, జావా, ఒరాకిల్, డేటా మైనింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, పైథాన్ వంటి పలు ప్రధాన అంశాలను బోధిస్తూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. ఇప్పటివరకు 11కు పైగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలు ప్రచురించారు. వీటిలో సెంటిమెంట్ అనాలిసిస్, న్యూరో–ఫజీ ఇన్‌ఫరెన్స్ సిస్టమ్‌లు, సోషల్ మీడియా డేటా విశ్లేషణ, డయాబెటిస్ ప్రెడిక్షన్ వంటి పరిశోధనలు ఉన్నాయి. ఆమె పత్రాలు ఎస్ సిఓపియూఎస్, ఐజేఆర్సిసిఈ, ఐజేఏఎస.టి, ఐజేఐఈఎస్ వంటి ప్రతిష్ఠాత్మక పత్రికల్లో ప్రచురితమయ్యాయి. అధ్యాపక బాధ్యతలతో పాటు, డిపార్ట్‌మెంటల్ కమిటీ సభ్యురాలు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, గర్ల్స్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ (సీఎస్ సీ అండ్ ఐటీ) వంటి పలు పరిపాలనా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలాగే ఆమె ఆంటీ రాగింగ్ కమిటీ, ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ), ఆకుట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా కూడా విశ్వవిద్యాలయానికి సేవలందిస్తున్నారు. 1974 ఫిబ్రవరి 14న జన్మించిన డా. పద్మజా వివాహితురాలు. ప్రస్తుతం ఆమె నివాసం హైదరాబాద్‌లోని నాచారం, స్నేహపురి కాలనీ, సూర్య టవర్స్‌లో ఉంటున్నారు.

# మురికివాడల అభివృద్ధి బోర్డు నిర్మించిన ఇళ్లలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించే ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నిరసన

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని మారతల్లిలో మురికివాడల అభివృద్ధి బోర్డు నిర్మించిన ఇళ్లలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించే ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మరియు పేదల సమస్యలపై రెవెన్యూ అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం రోజు ఫ్రీడమ్ పార్క్ వద్ద భీమా సంఘటన మహాకూటమి నాయకులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంలో కర్ణాటక సామరస్య రాష్ట్ర అధ్యక్షుడు కన్నెల్లి కృష్ణప్ప మాట్లాడుతూ గతంలో మనల్ని పాలించిన బిజెపి ప్రభుత్వం ధనికులకు అనుకూలంగా ఉండి పేదలను దోపిడీ చేసింది, కాబట్టి ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు, కానీ హామీ పథకాల సాకుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సమస్యలపై ఏ మాత్రం స్పందించలేదు మరియు ప్రజలు పలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీని కారణంగా, ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారు. పేదల సమస్యలపై స్పందించే అధికారులు లేకుండా, ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. అనంతరం బెంగళూరు జిల్లా కలెక్టర్ మరియు మురికివాడల అభివృద్ధి చైర్మన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భీమా సంఘటన మహాకూటమి నాయకులు కె మరియప్ప, హెబ్బాల వెంకటేష్, ముని మారెప్ప, మారి శంకర్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్లు..

బెంగళూరు దక్షిణ తాలూకాలోని ఉత్తరహల్లి హెూబ్లిలోని ప్రభుత్వ సర్వే నంబర్ 1లో, పేదలు దాదాపు 3 నుండి 4 వేల ఇళ్లు నిర్మించి నివసించారు మరియు వారు 94%జజ% కింద దరఖాస్తు చేసుకున్నారు మరియు 1500 ఇళ్లకు టైటిల్ డీడ్‌లు ఇచ్చారు. 94%జజ% కింద దరఖాస్తులు చేసుకున్న మిగిలిన ఇళ్లను వెంటనే నమోదు చేసి, ఇళ్లకు టైటిల్ డీడ్‌లు ఇవ్వాలి. బెంగళూరు తూర్పు తాలూకా, వర్తూరు హెూబ్లి, మారతహల్లి సర్వే నంబర్. 33లో స్లమ్ డెవలప్‌మెంట్ బోర్డు నిర్మించిన ఇళ్లలో, కృష్ణప్ప గార్డెన్‌లో గుడిసెలు కోల్పోయిన వారికి మరియు మారతహల్లిలో నివసించిన వారికి వారంలోపు ఖాళీ చేయాలని నోటీసు ఇచ్చారు, దానిని వెంటనే రద్దు చేయాలి మరియు అక్కడ నివసించే వారికి కేటాయింపు లేఖలు జారీ చేయాలి. బెంగళూరు తూర్పు తాలూకాలోని వర్తూర్ హెూబ్లిలోని నాగవర పాల్యలోని చేతన థియేటర్ సమీపంలోని గుడిసెలను మురికివాడలుగా ప్రకటించి, బిదరహల్లి గ్రామంలోని సర్వే నంబర్ 193 మరియు 23లోని ప్రభుత్వ భూమిలో నివాస సౌకర్యాలు కల్పించాలి. బెంగళూరు దక్షిణ తాలూకాలోని చిక్కలూర్ గ్రామం, తవరెకెరె హెూబ్లిలోని సర్వే నంబర్ 49లో ఇప్పటికే ఖాళీ చేసిన వారికి ప్లాట్లు ఇవ్వాలి. బెంగళూరు తూర్పు తాలూకా బిదరహల్లి హెూబ్లి, దొడ్డబనహల్లి గ్రామం, సర్వే నంబర్. 3లో షెల్టర్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలి. అనేకల్ తాలూకాలోని జిగని హెూబ్లి భిల్వరద హల్లి గ్రామంలోని సర్వే నంబర్ 53లో షెల్టర్ ప్రాజెక్ట్ కోసం మంజూరు చేయబడిన భూమిని కాంపౌండ్ నుండి తొలగించాలి. అనేకల్ తాలూకాలోని కసబా హెూబ్లిలోని బ్యగడేనహల్లిలోని రాజా కాలువ పక్కన నివసిస్తున్న కుటుంబాలకి సర్వే నంబర్ 86/16లో గృహనిర్మాణం కల్పించాలి. బెంగళూరు ఉత్తర తాలూకాలోని నాగర్భావిలోని యశ్వంత్‌పూర్ హెూబ్లిలోని సర్వే నంబర్ 31లోని గుడిసెలను మురికివాడలుగా ప్రకటించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. బెంగళూరు చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని 97%జజ% కింద దరఖాస్తులు పొందిన వారికి హక్కు పత్రాలు ఇవ్వాలి.





## ఫోన్ పోతే.. సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి





**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ )**

మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి మట్టేవాడ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న దాదాపు 6,80,000/- విలువ కలిగిన 32 సెల్ ఫోన్ల ను వరంగల్ ఏసిపి గారి చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.

## నేడు పుస్తకావిష్కరణ సభ

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**




కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఐ.పి.ఎస్, డీజీపీ (రిటైర్డ్.)తెలంగాణ రాష్ట్రం గారు రచించిన "పుంజు తోక" కవితా సంపుటి ఆవిష్కరణ సభ ది.వి. 12.10.2025 ఆదివారం వాగ్దేవి కళాశాల ఆడిటరియంలో జరుగుతుంది. పుస్తకాన్ని సన్ ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్, కమీషనర్ అఫ్ పోలీస్, వరంగల్ ఆవిష్కరిస్తారు. అంపశయ్య నవీన్ సభా ధ్యక్షులుగా వ్యవహరిస్తారు. పుస్తకాపరిచయాన్ని ఆచార్య బన్న ఐలయ్య గారు, నాగిళ్ళ రామశాస్త్రి చేస్తారు. పుస్తక రచయిత గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్.పి గా పని చేశారు. వరంగల్ పట్టణంలోని సాహితీ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీనివాస రెడ్డి ఇక్కడ తన పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడానికి నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మిత్రమండలి వారు నిర్వహిస్తున్నారు.నగరంలో ఉన్న పలు సాహితీ సంస్థలు తమ సంఘీభావాన్ని తెలియచేసాయి. సాహితీ ప్రియులు, సాహితీ వేత్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిత్రమండలి కన్వీనర్ వి.ఆర్.విద్యార్థి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈ నెల 12న హైదరాబాద్‌లో లంబాడి జెఏసీ రాష్ట్ర సదస్సు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండలోని హెూటల్ కాకతీయలో శనివారం లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జెఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్.జెఏసీ సమన్వయకర్తలు జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ා లంబాడీ జాతి ప్రస్తుతం ఒక పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభం నుండి గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రతి లంబాడీ సంతానంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా ఒక బలమైన లంబాడీ ప్రజా ఉద్యమం అవసరం" అన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం, శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేయాలని, ఆ దిశగా ఎల్.జెఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ (ఆదివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్ బిసి భవన్, కోటిలో లంబాడీల అస్తిత్వం %–% ఐక్యత %–% ఎస్టీ రిజర్వేషన్లు అనే అంశంపై రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి విద్యావంతులు, మేధావులు, లంబాడీ సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, ఉమ్మడి పది జిల్లాల ఎల్.జెఏసీ నాయకులు హాజరై తమ నిర్మాణాత్మక సూచనలు, విలువైన సలహాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.జెఏసీ నాయకులు భానోత్ నవీన్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, నువ్వునావత్ జవహర్లాల్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, పోరిక ఉదయ్ సింగ్, పోరిక ఈశ్వర్ సింగ్, పోరిక గులాబ్ సింగ్, సుధాకర్ నాయక్, లావుడియా శ్రీను నాయక్, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్

**మడికొండలో లక్కీ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం, బియ్యం అందజేత**





**హన్మకొండ జిల్లా (మడికొండ) జై భీమ్ న్యూస్**

ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. హనుమకొండ జిల్లా కాజీపేట్ మండలంలోని మడికొండలో అనారోగ్యంతో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు లక్కీ కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ?10,000 ఆర్థిక సహాయంతో పాటు ఒక క్వింటల్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ා మడికొండ 64వ డివిజన్‌లో నివసించే మిర్యాల రమేష్%–%యశోద దంపతుల కుమారుడు లక్కీ అకాల మరణం బాధాకరం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబానికి సహాయం అందించడం ఫౌండేషన్ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. అదే సమయంలో ఫౌండేషన్ కార్యకలాపాల్లో మహిళా సంఘాల నాయకులు కూడా చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మన్నే చంద్రయ్య పటేల్ మాట్లాడుతూ ා పేదరికంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం జీవితంలో ఉన్న నిజమైన ఆనందం. లక్కీతో తనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ గుర్తుంటుంది, అన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు బోనాల రమేష్, నీరటి రాజు, రావులకార్ వెంకటేష్, పసుల లత, బొల్లం విజయలక్ష్మి, అన్నేబోయిన రమాదేవి, పుప్పాల వ్యూహ, తుల రక్షిత పాల్గొన్నారు. అలాగే లక్కీ తల్లిదండ్రులు మిర్యాల యశోద %–% రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారు: మల్లు భట్టివిక్రమార్క

**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అద్భుతమైన ఆధిక్యంతో గెలు పొందడం ఖాయమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ప్రకటించిన తర్వాత ఆయన భట్టివిక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల సన్నాహాలు, ప్రజల అభిప్రాయాలు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నవీన్ యాదవ్‌కు మల్లు భట్టి విక్రమార్క పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## పోలియో చుక్కలందించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య**





**హన్మకొండ జిల్లా భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం (12వ తేదీ) పోలియో సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ డే నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఏ.అప్పయ్య తెలిపారు. తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. అన్ని పీహెచ్సీలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పోలియో వ్యాక్సిన్ సహా అవసరమైన లాజిస్టిక్స్ పంపిణీ చేయడం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, ముఖ్య ప్రాంతాల్లో అవగాహన బ్యానర్లు ప్రదర్శించినట్లు, గ్రామాల్లో జిల్లా పంచాయతీ అధికారి సహకారంతో ఈరోజు చాటింపు కార్యక్రమం నిర్వహించబడుతున్నదని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా సమాచారాన్ని చేరవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 472 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కూడా ప్రయాణికుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ అప్పయ్య తెలిపారు. కార్యక్రమం పర్యవేక్షణ కోసం ప్రోగ్రాం అధికారులు తమకు కేటాయించిన పీహెచ్సీలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ.మహేందర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్ర పరిశీలకులు జెవి. శ్రీనివాసరావు శనివారం పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి యాక్షన్ ప్లాన్లను సమీక్షించారు. ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఆయనతో పాటు డిడిఎం ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క శనివారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి, దివంగత కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రివర్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ జిల్లా (దుగ్గొండి) జై భీమ్ న్యూస్**

దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వయంగా మాట్లాడుతూ వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. వంట సరుకులు, నిత్యావసర వస్తువులు, పండ్లు, కూరగాయలు తాజాగా ఉండేలా చూడాలని సూచించారు. భోజన నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించి, ప్రతిరోజూ మెనూను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను తెరిచి అందిన ఫిర్యాదులను పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచిస్తూ, బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే.హబ్ కాకతీయ విశ్వవిద్యాలయం టీ.హబ్ తో త్వరలో అవగాహన ఒప్పందం ఐ.టీ శాఖ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు






**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ఈ రోజు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలను ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్, స్టార్టప్‌లకు హబ్‌లుగా అభివృద్ధి చేయడానికి ప్రోత్సహించనున్నట్టు తెలిపారు. పూర్వ విద్యార్థుల మద్దతుతో కాకతీయ విశ్వవిద్యాలయం పునః కీర్తి సాధిస్తుందని మంత్రి తెలిపారు. ఆరంభ దశలో కళాశాల అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, నిబద్ధత కలిగిన అధ్యాపక బృందంతో భారత్‌లో టాప్ 10 ఫార్మసీ కళాశాలల్లో ఒకటిగా నిలిచిందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల పాత్ర ఎంతో గొప్పదని ప్రశంసించారు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రుసా వంటి సంస్థల మద్దతుతో విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ విశ్వవిద్యాలయం నుండి 600 మందికి పైగా పీహెచ్.డీలు పూర్తిచేసినట్లు చెప్పారు. వారిలో చాలామంది పరిశోధకులు, ఉపాధ్యాయులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నత స్థాయిలలో పనిచేస్తున్నారని వివరించారు. డిసెంబర్‌లో రాష్ట్ర స్థాయి హ్యాకథాన్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, విశ్వవిద్యాలయం మద్దతుతో అవగాహన ఒప్పందం కే. హబ్ అండ్ టీ.హబ్ అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పని చేసిన పూర్వ ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యా, ప్రయోగశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల మద్దతు ప్రశంసనీయం అని అన్నారు. సెప్టెంబర్ నెలలో విశ్వవిద్యాలయంలో, అలాగే సెప్టెంబర్ చివరిలో అమెరికాలో పూర్వ విద్యార్థుల సమావేశాలు ప్రొఫెసర్ రెడ్డి వెల్లడించారు. అంతేకాక, డిసెంబర్‌లో విశ్వవిద్యాలయంలో మెగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగనుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల వారసత్వాన్ని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రశంసించారు, యూనివర్సిటీ తన పేరు, కీర్తిని తిరిగి తీసుకురావాలని, యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుల దార్శనికతను ఆయన ప్రశంసించారు. పూర్వ విద్యార్థుల సావనీర్, రెండు పుస్తకాలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణి, డీన్. సమ్మయ్య, సహా అనేక మంది, ఫార్మసీ అలుమని, ప్రముఖులు పాల్గొన్నారు.

## గంజాయి ధ్వంసంతో తండావాసులు దాడి

సంగారెడ్డి,అక్టోబరు11(జై భీమ్ న్యూస్): సంగారెడ్డి జిల్లాలోని చల్లగిద్దా తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని పోలీసులపై తండా వాసులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. చల్లగిద్దా తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు ఇవాళ ఉదయం తండాకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి చేనులో గంజాయి మొక్కలు కనిపించగా, వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై తండా వాసులు దాడికి దిగారు. రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతటితో ఆగకుండా పోలీసుల సెల్‌ఫోన్లను తండా వాసులు లాక్కున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ పోలీసు బలగాలతో చల్లగిద్దా తండాకు చేరుకున్నారు.

## మాయమాటలతో బురిడీ నిరక్షరాస్యులైన గిరిజన తండా ప్రజలే వాడి టార్గెట్







**జై భీమ్ న్యూస్ (నల్గొండ)**

వచ్చిన డబ్బులతో విలాసవంతమైన జీవితంతో, జల్సాలు. రమావత్ బాలాజీ నాయక్ చిట్టా విప్పిన జిల్లా ఎస్పీ...వింటే షాక్ అవ్వాల్సిందే.. అధిక వడ్డీ పేరుతో 50 కోట్ల మోసం రామవత్ బాలాజీ నాయక్ అరెస్ట్.. గుడిపల్లి పోలీస్ స్టేషన్లో ఎనిందితుడి పై మూడు కేసులు నమోదు (క్రైమ్.నెంబర్ 153,154,157/2025). సెక్షన్లు: 316(2), 318(4) బి.ఎన్.ఎస్ , టీ.ఎస్ ప్రొటెక్షన్ అఫ్ డిపాజిటర్స్ యాక్ట్.అఫీషియల్ గా సుమారు 106 మంది ప్రజలను మోసం చేసినట్టు లెక్కలు బహిర్గతం చేసిన జిల్లా పోలీస్.నిందితుడి వద్ద నుండి ఖరీదైన ఫార్చునర్, స్కార్పియో కార్లు, విలువైన ఆస్తి పత్రాలు, 7 సెల్‌ఫోన్లు, 113 ప్రామిసరీ నోట్లు స్వాధీనం.జనాలను మోసం చేసి సమకూర్చిన మిర్యాలగూడ, హయత్‌నగర్, దామరచర్ల ప్రాంతాల్లో ఇళ్లు%-%భూములు జప్తు.రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్, సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టుబడులు మొత్తం నష్టం.. గ్రామ ఏజెంట్ల ద్వారా నిరక్షరాస్యులైన గిరిజన తండాల ప్రజల నుంచి డబ్బులు వసూలు.. అధిక వడ్డీ ఆశతో మోసపోవద్దు ు బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించాలి.నిందితుడు రిమాండ్‌కి తరలింపు.ఆస్తుల జప్తు, రికవరీ ప్రక్రియ ప్రారంభం.బినామీలపై ప్రత్యేక నిఘా పెట్టాము.నిందితుడి బినామీలు ఉన్నారని అనుమానితులు ఇంకెవరన్నా ఉంటే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి.బాధితులు ఎవరు ఒత్తిడికి లోనై అప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు... మధ్యవర్తులను అన్ని మోసపోవద్దు. రాజకీయ నాయకులు ఇందులో ప్రమేయం ఉన్న వదిలిపెట్టం... బాధితులకు న్యాయం జరిగే వరకు వెంట ఉంటాం అని జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## బహిర్భూమికి వెళ్లి బావిలో పడ్డ చిన్నారుల మృతి

**మహబుబాబాద్,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండుగ కోసమని ఇటీవలే ఎంచగూడెం గ్రామానికి ఇటికాల నర్సయ్య, స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. అయితే వీరి బంధువు ఒకరు చనిపోవడంతో.. కుటుంబ సభ్యులందరూ వేరే గ్రామానికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న రితిక్, జతిన్ కలిసి.. గ్రామ శివార్లలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు బహిర్భుమికి వెళ్లారు. ఇద్దరు కూడా ప్రమాదవశాత్తు బావిలో పడి ప్రాణాలు కోల్పోయారు. బావిలో తేలియాడుతున్న పిల్లలను చూసి స్థానికులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని రితిక్, జతిన్ మృతదేహాలను బావిలో నుంచి బయటకు తీశారు. ఇద్దరు పిల్లలు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేడు కామ్రేడ్ బి.ఆర్. భగవాన్ దాస్ 22వ వర్ధంతి

**పీడిత, దళిత, కార్మిక వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేతకు ఘనంగా నివాళులు**




**హన్మకొండ జై భీమ్ న్యూస్**

సీనియర్ కమ్యూనిస్టు నేత, కార్మిక నాయకుడు దివంగత కామ్రేడ్ బి.ఆర్. భగవాన్ దాస్ 22వ వర్ధంతి కార్యక్రమం ఈ నెల అక్టోబర్ 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు హన్మకొండ అశోక జంక్షన్‌లోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించబడుతుంది. బ్రతికున్నంతకాలం పీడిత, దళిత, బహుజనులు, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన నేత భగవాన్ దాస్, నేడు కార్యరూపం దాల్చిన కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమానికి ప్రజలను కలుపుకొని గళం విప్పిన ప్రముఖ నేతగా గుర్తింపు పొందారు. వరంగల్ జిల్లాలో ప్రతి కార్మికుడికి ఒక ట్రేడ్ యూనియన్‌ను స్థాపించి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడు ఆయన. ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, చీకటి ఆనంద్, రావుల కోమల కిషన్, మైనార్టీ చైర్మన్ అజీజ్ మీర్జా, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, కానుగంటి శేఖర్, వీరగంటి రవీందర్, జోరిక రమేష్ తదితరులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అధ్యక్షత వహిస్తారు. కార్మికులు, ప్రజలు విస్తృతంగా హాజరై కామ్రేడ్ బి.ఆర్. భగవాన్ దాస్ కి నివాళులర్పించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి అనుచరుడి మదం

**మంత్రి తుమ్మల అనుచరుడిగా చెప్పుకుంటున్న ఉపాధ్యాయుడు రౌడీ మానిఫెస్టో ఆందోళనలో వ్యాపారస్తులు**

**ఖమ్మం జై భీమ్ న్యూస్**

ఖమ్మం నగరంలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేసిన దురుద్దేశపూర్వక ప్రవర్తనపై ఆసక్తికర ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. వివరాల ప్రకారం, సుర్దేపల్లి గ్రామ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్ అనే ఉపాధ్యాయుడు, క్రాకర్స్ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నాడు. స్థానికులకు అనుగుణంగా వచ్చిన ఆరోపణల ప్రకారం, నగరంలో మరో వ్యాపారి పోటీగా షాపు ప్రారంభించడంతో లక్ష్మణ్ ఆగ్రహానికి గురై తీవ్ర మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అతను ఖమ్మం ఏసీపీని సంబంధపడి, ఆ షాపును తొలగించాలని ఒత్తిడి చూపుతూ ఫోన్ చేసినట్లు స్థానికులు చెప్పారు. ఆ కాల్‌లో బయటికొచ్చిన ఆడియో క్లిప్‌లో ఉపాధ్యాయుడు అసభ్యకరంగా మాట్లాడినట్లు సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందింది. వ్యాపారస్తులు, బాధితుడు మరియు స్థానికులు తెలిపిన మేరకు, లక్ష్మణ్ తీవ్ర మిగిలిన మాటలతో బెదిరింపులు ఇచ్చినట్లు, అవసరమైతే తన పరిచయాలను వినియోగించి చర్యలు తీసుకోవచ్చని అల్లా%-%దప్పుగా సూచించినట్లు ఆరోపిస్తున్నారు. ఈ చర్యలపై స్థానిక వ్యాపార వర్గాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు చెప్పినదేనా అయితే ఎ ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి ప్రవర్తన చేపట్టడం అమానుషమని, నైతికంగా అతను తగిన వివేచనాని చూపలేదని విమర్శించారు. వారు ఆ వ్యక్తిపై తక్షణం క్రమశిక్షణ చర్యలు కోరుతూ, పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ వర్గాల ప్రకారం, ఇష్యూను చట్ట బద్ధంగా పరిశీలిస్తూ ప్రాథమిక స్థాయిలో దర్యాప్తు మొదలైనట్లు సమాచారం. అధికారికంగా అందుబాటులో ఉన్న రికార్డులు మరియు ఆడియో క్లిప్ ఆధారంగా మరింత వివరమైన విచారణ జరుగుతుందని వారు చెప్పినట్లు వింటున్నారు. ప్రాంతీయ విద్యా శాఖకు కూడా ఈ ఘటన సమాచారమవతె, విద్యా అధికారులు సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశముంది. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిన కారణంగా నియమావళి, ప్రవర్తనా నియమాల పైన కూడా శ్రద్ధలు అవసరమని వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటి వరకు లక్ష్మణ్ లేదా మంత్రివారి కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన అందలేదు. ముద్రణా ప్రకటన లేదా అధికారిక వివరణ వచ్చిన వెంటనే పూర్తి వివరాలను అందజేస్తామని స్థానిక మీడియా వర్గాలు తెలిపారు.




# మావోయిస్టు పార్టీలో సీనియర్ నేతల లొంగుబాటు

**డీజీపీ సమక్షంలో కీలక పరిణామం**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో నక్సలైట్ల ఉద్యమ చరిత్రలో మరో కీలక మలుపు తిరిగింది. మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు సీనియర్ నాయకులు అధికారుల ముందు లొంగిపోయారు. ఈ సంఘటన రాష్ట్ర పోలీసు వ్యవస్థలో చర్చనీయాంశంగా మారింది. లొంగిపోయిన నాయకులు ఎ కుంకటి వెంకటి, మొగిలిచెర్ల వెంకటరాజు, మరియు తోడెం గంగ. వీరు దీర్ఘకాలంగా మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ స్థాయిలో పనిచేస్తున్నారని, వివిధ జిల్లాల్లో పార్టీకి కీలక వ్యూహాలు రూపొందించడంలో పాలుపంచుకున్నారని పోలీసు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఈ ముగ్గురు నేతలు అధికారికంగా లొంగిపోయారు. లొంగుబాటు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఒక్కొక్కరికి రూ. 20 లక్షల చొప్పున రివార్డు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ – రాష్ట్ర ప్రభుత్వం తిరుగుబాటుదారులకు పునరావాసం కల్పించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించింది. ఆయుధాలను వదిలి ప్రజాస్వామ్య మార్గంలో నడవాలనుకునే వారికి ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈ ముగ్గురు నాయకులు చూపిన ధైర్యం మరికొందరికి ఆదర్శంగా నిలుస్తుంది," అని అన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మరింతగా స్పష్టం చేస్తూ – "అడవుల్లో సంవత్సరాల తరబడి తప్పిపోయిన మావోయిస్టులు ఇప్పుడు ప్రజా జీవనంలో భాగం కావాలని ప్రభుత్వం కోరుకుంటోంది. సమాజ ప్రధాన ప్రవాహంలో కలిసిపోవడం ద్వారానే శాంతి సాధ్యమవుతుంది," అని తెలిపారు. లొంగిపోయిన ముగ్గురు నాయకులు తమ గత జీవితాన్ని స్మరించుకుంటూ, "ప్రజా ఉద్యమం కోసం పనిచేసినప్పటికీ, కాలక్రమేణా పరిస్థితులు మారాయి. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస అవకాశాలు మాకు కొత్త జీవితం ఇస్తున్నాయి," అని అన్నారు. ఈ లొంగుబాటు రాష్ట్ర పోలీసులకు మరో పెద్ద విజయంగా మారింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అడవుల్లో అండర్‌గ్రౌండ్‌గా ఉన్న ఈ నేతల లొంగుబాటు మావోయిస్టు కార్యకలాపాలకు గట్టి దెబ్బగా మారిందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# వాట్సాప్ లేకుంటే ఏమి...?

## అర్టటై ఉపయోగించండి పిటిషనర్‌కు సుప్రీం సలహా

**న్యూఢిల్లీ,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అర్టటై పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

# 14న బిసి కులాల బంద్


**కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య**

**హైదరాబాద్,అక్టోబరు11(జై భీమ్ న్యూస్) :**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# తెలంగాణ సచివాలయంలో వీధి కుక్కల స్వైరవిహారం.. ముగ్గురిపై దాడి





**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉన్న తెలంగాణ సచివాలయం ప్రాంగణంలో వీధి కుక్కల స్వైర విహారం కలకలం రేపుతోంది. నిన్న సాయంత్రం సచివాలయ పరిధిలో ముగ్గురిపై వీధి కుక్కలు దాడి చేసి కరిచిన ఘటన చోటుచేసుకుంది. సచివాలయం మీడియా పాయింట్, క్యాంటీన్, విజిటర్స్ పాస్ లాంజ్ ప్రాంతాల్లో రోజూ వందలాది మంది అధికారులు, మీడియా ప్రతినిధులు, సందర్శకులు తిరుగుతుంటారు. అయితే ఈ ప్రదేశాల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ భయాందోళనలు సృష్టిస్తున్నాయి. ప్రత్యేకంగా సాయంత్రం సమయంలో క్యాంటీన్ పరిసరాల్లో ఆహారం కోసం కుక్కలు గుంపుగా వస్తుండటంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిన్న జరిగిన దాడి తర్వాత సచివాలయంలో భయాందోళన వాతావరణం నెలకొంది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం కూడా సచివాలయం సమీపంలోనే ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నిర్లక్ష్యంపై సిబ్బంది, సందర్శకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని, సచివాలయ ప్రాంగణంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వేములవాడలో విస్తరణ పనులు

వేములవాడ,అక్టోబరు11(జై భీమ్ న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నందున భక్తుల దర్శనాలు, పూజలను భీమేశ్వరాలయానికి మార్చారు. భక్తుల సౌకర్యార్థం మొక్కుబడులు, ఆర్జిత సేవలకొరకై, అనగా కోడె మొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమపూజ, నిత్య కళ్యాణము, చండి హెమం, మొదలగు మొక్క బడులు తీర్చుకొనుటకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయములో నిత్య కైంకర్యములు, ఛత్సుకాల పూజలు, ఆలయ అర్చకులచే యధావిధిగా అంతరంగితముగా నిర్వహిస్తారు.

# దేవన్నపేటలో చెరువు మత్తడి తొలగింపు

**కబ్జా యత్నాలపై గ్రామస్థుల ఆగ్రహం**



**హనుమకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామ శివారులోని తూర్పు చెరువు చుట్టూ ఆందోళన వాతావరణం నెలకొంది. చెరువును కాపాడాలని గ్రామ ప్రజలు ఘోషిస్తున్నారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, కొంతమంది వ్యక్తులు జేసీబీ సాయంతో చెరువులోని మత్తడిని పూర్తిగా తొలగించి, రాళ్లను వేరే ప్రదేశానికి తరలించారు. దీని వల్ల చెరువులో నిల్వ ఉన్న నీరు వృథాగా బయటకు పారిపోవడంతో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయిందని వారు పేర్కొన్నారు. చెరువు ఖాళీ అయిన అనంతరం కొంత భూమిని విక్రయించేందుకు యత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి చెరువును పరిశీలించారు. చెరువు మత్తడి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇది చెరువు కబ్జాకు దారితీసే కుట్రగా పేర్కొన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెరువు మత్తడిని తిరిగి పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, చెరువుకు స్పష్టమైన హద్దురాళ్లు ఏర్పాటు చేసి, కబ్జాదారుల నుండి చెరువును రక్షించాల్సిందిగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చెరువును గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో రూ.8 లక్షలతో, తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద రూ.14 లక్షలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అయితే చెరువు నాశనం అవుతున్న అంశంపై ఇప్పటివరకు సంబంధిత అధికారులు మౌనం పాటించడం గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేపుతోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు.

# మంత్రులు ఉత్తమ్, సీతక్కలతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, ఈరోజు హన్మకొండలోని వారి నివాసానికి పలువురు ప్రజా ప్రతినిధులు విచ్చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కూడా హాజరై దొంతి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. కాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తరువాత దొంతి మాధవ రెడ్డి నివాసంలో బనకచర్ల కాలేశ్వరం ప్రాజెక్టు పురోగతి, స్థానిక అభివృద్ధి అంశాలపై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిపై సీ.ఎంకి ఫిర్యాదు చేసిన మంత్రి కొండా సురేఖ

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

మంత్రులు కొండా సురేఖ పొంగులేటికి మధ్య టెండర్ల వార్. సీఎం రేవంత్ నివాసానికి వెళ్లిన కొండా సురేఖ. మేడారం టెండర్లలో ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యం. దేవాదాయ శాఖకి సంబంధిచిన 71 కోట్ల టెండర్‌ను తన మనిషికి ఇప్పించుకునేందుకు పొంగులేటి ప్రయత్నం. మంత్రి కొండా సురేఖకు సంబంధం లేకుండా అన్ని తానై నడిపిస్తున్న పొంగులేటి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సురేఖ తన శాఖలో పొంగులేటి జోక్యం చేసుకోవడంపై ఆగ్రహం. మంత్రి పొంగులేటితో తమకు ఇబ్బందిగా ఉందని అధిష్టానానికి లేఖ రూపంలో గతంలో చెప్పిన కొండా మురళీ.సీ.ఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసిన మంత్రి కొండా సురేఖ.



# పంది మదం పనికిరాదు

**ఏసీపీతో దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి వీడియో వైరల్**
**మంత్రి తుమ్మల అనుచరుడిగా చెప్పుకునే ఉపాధ్యాయుడి వ్యవహారం వివాదాస్పదం**




**ఖమ్మం జై భీమ్ న్యూస్**

ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడిగా చెప్పుకునే ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రవర్తన తీవ్ర వివాదానికి దారితీసింది. సుర్దేపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్ అనే ఉపాధ్యాయుడు, ఖమ్మం నగరంలో క్రాకర్స్ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం. తనకు పోటీగా మరో వ్యాపారి షాపు ప్రారంభించడంతో ఆగ్రహించిన లక్ష్మణ్, ఆ షాపును తొలగించాలని ఖమ్మం ఏసీపీకి ఫోన్ చేసి ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ కాల్ సమయంలో ఆయన ఏసీపీతో దురుసుగా ప్రవర్తించి, అసభ్య పదజాలం ఉపయోగించిన ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవడంతో, ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్థానిక వ్యాపారవేత్తలు మరియు ప్రజలు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈ రీతిగా ప్రవర్తించడం తగదని, అతనిపై తక్షణ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాక, పోలీసు అధికారులు ఈ ఘటనపై ప్రాథమిక స్థాయిలో విచారణ ప్రారంభించినట్లు సమాచారం.

## ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్లకు స్వాగతం పలికిన డీ.సీ.సీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు,పీ.సీ.సీ నేతలు

**నేడు హనుమకొండ డీసీసీ భవన్ లో కార్యకర్తలకు,నాయకులకు అందుబాటులో ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్**






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కాంగ్రెస్ పార్టీ సంగటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమానికి హనుమకొండ జిల్లాకి విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ కి స్వాగతం తెలిపిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కే. ఆర్ నాగరాజు,డీ.సీ.సీ వరంగల్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు ,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, గాలి అనిల్ కుమార్, దుర్గం భాస్కర్. పిసిసి సభ్యులు, డిసిసి సభ్యులు. నూతన డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ నియమించిన అబ్జర్వర్ రెండు రోజుల పర్యటన నేరుగా నాయకులతో సమావేశం,మీడియా సమావేశం తదితర అంశాలపై చర్చించారు. నూతన డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో దరఖాస్తులను స్వీకరించి,క్షేత్ర స్థాయిలో అభిప్రాయ సేకరణ ఉంటుందని వెల్లడించారు. బ్లాక్ కాంగ్రెస్ పరిధిలో వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల్లో పర్యటన ఉంటుందని తెలిపారు. రేపు ఉదయం 11.00 గంటల నుంచి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని వెల్లడించారు.

## ఐపిఎస్ అధికారి ఆత్మహత్యపై సిఎం దిగ్భ్రాంతి

**కలు దురహంకారానికి నిదర్శనమన్న రేవంత్**

**హైదరాబాద్,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. అణచివేతకు గురైన వర్గాల పట్ల చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు.

# సమాచార హక్కు చట్టానికి జీవం పోయండి

**చర్చా వేదికలో సమాచార హక్కు చట్టం నాయకుల డిమాండ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు క్రమంగా నీరసించిందని, ప్రజా పాలనలో పారదర్శకతను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం ఉద్యమ నాయకులు డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర నాయకుడు కోదండ రామారావు అధ్యక్షతన హనుమకొండలో చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సుంకర ప్రశాంత్ మాట్లాడుతూ %-% నూతనంగా నియమితులైన సమాచార కమిషనర్లు చట్టాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలి. ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్లు పొందిన అవార్డుల విషయంలో పారదర్శకత ఉన్నదా అన్నది ప్రశ్నార్థకమే అన్నారు. అలాగే, సమాచార హక్కు చట్టం ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. త్వరలో ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఉద్యమ నాయకుడు కామిడీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ లోక్ సత్తా కృషితో పుట్టిన ఈ చట్టం ప్రజల చేతుల్లో వజ్రాయుధం లాంటిది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే ప్రతి పౌరుడూ బాధ్యతగల పాలనలో భాగస్వామి అవుతాడు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమాచార అధికారుల పేర్లు, సేవల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలనీ సూచించారు. కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఐ నాయకులు గూడూరు స్వామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు చట్టం ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలి. లేనిపక్షంలో కమిషనర్లు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర నాయకుడు నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ %-% రాష్ట్రంలో ఇసుక మాఫియాపై మా పోరాటంలో సమాచార హక్కు చట్టాన్ని వినియోగించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో విజయం సాధించాం. ఈ చట్టం సామాజిక న్యాయం సాధనకు బలమైన సాధనం" అని తెలిపారు. డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ %-% సమాచార హక్కు చట్టం పేరుతో కొందరు దుర్వినియోగం చేయడం ఆందోళనకరం. అయితే ప్రభుత్వం ప్రజలకు చట్టంపై అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి" అన్నారు. చర్చ ముగింపు తర్వాత సమావేశంలో ఏకగ్రీవంగా పాస్ చేసిన తీర్మానంలో %-% ఏసీబీ కేసుల్లో చిక్కిన అవినీతి అధికారులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని, సమాచార కమిషనర్లు జిల్లా స్థాయి దాటి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేయాలని, ఉద్యమ సంస్థలను గుర్తించి కార్యకర్తలకు శిక్షణ, నైపుణ్యాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేశం కోసం ప్రకాష్, చంద్రశేఖర్, చైతన్య రెడ్డి, కృష్ణమూర్తి, అమ్మ సురేందర్, ఎర్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.






# శాయంపేట మండలంలో రైతులకు ఊరట

**రూ. 1.86 కోట్ల వరి బకాయిలు విడుదల**
**హనుమకొండ జిల్లా వ్యవసాయ విభాగం చర్యలతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది**



**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పలు ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీల్లో (పీపీసీస్) వరి కొనుగోలు చేసిన రైతులకు బకాయిలుగా ఉన్న రూ. 1.86 కోట్లు విడుదల చేయడంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రైతుల చెమట చుక్కలకు విలువ లభించేలా జిల్లా యంత్రాంగం కృషి చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి నెలల్లో వరి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం తరపున కొనుగోలు చేసిన ధాన్యానికి బకాయిలు చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ సీజన్ మధ్యలో కొత్త పంట సాగు ప్రారంభమైన వేళ రైతులకు డబ్బులు అందకపోవడంతో, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడంలో సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో రైతుల సమస్యను పరిగణనలోకి తీసుకున్న జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టి రూ. 1.86 కోట్ల చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిధుల విడుదల వివరాలు.. ఈటిఎఫ్ 60-%×ు% కింద ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులు 12 వరి కొనుగోలు కేంద్రాలకు కేటాయించబడ్డాయి. మొత్తం వరి కొనుగోలు కేంద్రాలు.. 12, రైతుల భూమి విస్తీర్ణం.. 278 ఎకరాలు, కొనుగోలు చేసిన ధాన్యం: 8,049.6 క్వింటాళ్లు, మొత్తం చెల్లింపు: రూ. 1,86,63,088/-, క్వింటాల్‌కు ధర: రూ. 500, ఈ నిధులను రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడానికి చర్యలు ప్రారంభించాయి. చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు భారతీయ నేషనల్ సొసైటీ (బిఎన్ఎస్) పర్యవేక్షణలో వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ అధికారి హైమావతి, పీపీసీ ఇన్‌ఛార్జీలు కల్వకుర్తి వెంకటరెడ్డి, గంగారామయ్య (ఏఓ), అనుషా, సునీల్, సుధాకర్ రావు తదితర అధికారులు క్షేత్ర స్థాయిలో ధృవీకరణ కార్యక్రమాలు పూర్తి చేశారు. వీరు వరి కొనుగోలు ప్రక్రియలో తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అవసరమైన పత్రాలు అందించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ %-% రైతులు ఎప్పుడూ తమ చెమట చుక్కలకు తగిన న్యాయం పొందాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ బకాయిల విడుదల కూడా ఆ దిశగా ఒక ముందడుగు అని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లోకి చెల్లింపులు జమయ్యే వరకు ప్రతి దశను మానిటర్ చేస్తామని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఇటీవలి రోజులుగా వరి కొనుగోలు చేసినా డబ్బులు రాక మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు చెల్లింపులు జరగడం మాకు ఊరటగా ఉంది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి సౌలభ్యం కలిగింది అని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం యొక్క సంకల్పం... సహకార శాఖ, వ్యవసాయ శాఖ సమన్వయంతో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు జారీ చేశారు. నిధుల వినియోగంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పీపీసీ ఇన్‌ఛార్జీలు, బ్యాంకు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. సాంకేతిక వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ... చెల్లింపుల వివరాలు ఓపిఎంఎస్ పోర్టల్ ద్వారా అప్‌డేట్ చేయబడతాయి. రైతుల వివరాలు, ఖాతా సంఖ్యలు, ధాన్యం పరిమాణం వంటి సమాచారం డిజిటల్ రికార్డుగా నిలుస్తుంది. దీని ద్వారా ప్రతి చెల్లింపు పర్యవేక్షణకు సులభతరం అవుతుంది. రైతులకు బకాయిల చెల్లింపులు జరగడంతో శాయంపేట మండలంలో సంతోష వాతావరణం నెలకొంది. రైతుల పట్ల ప్రభుత్వం చూపిన సానుకూల దృక్పథం ప్రశంసనీయమని వ్యవసాయ వర్గాలు పేర్కొన్నాయి. "రైతు సంతోషమే రాష్ట్ర సంతోషం" అనే నినాదానికి తగిన విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు.

# ప్రజాసేవకై పింగిలి ప్రదీప్ రెడ్డి పరుగులు

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జైభీమ్ న్యూస్**



ఎవరికైనా ఏ ఆపద వచ్చినా నేనున్నా అన్న నినాదంతో సామాజిక సేవలో ముందుండే కమలాపూర్ మండలానికి చెందిన శనిగరం గ్రామ యువకుడు ప్రదీప్ రెడ్డి మరోసారి తన సేవా మానసికతను చాటుకున్నారు. అంబాల గ్రామం నుండి ఎర్రగట్టు గుట్ట వరకు ఉన్న హన్మకొండ రహదారి గుంతలు, మురికితో నిండిపోయి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో ప్రదీప్ రెడ్డి తన స్వంత ఖర్చుతో రహదారిని మరమ్మత్తులు చేయించారు. స్థానికులు, ప్రయాణికులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ ప్రజల కోసం ఇంత కృషి చేసే యువకులు సమాజానికి ఆదర్శం అని అభినందించారు. పార్టీ లాభనష్టాలకు అతీతంగా, పూర్తిగా ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నట్లు ఆయన తెలిపారు. సమాజ అభ్యున్నతికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చిన ప్రదీప్ రెడ్డి, "సేవే నా ధ్యేయం" అంటూ ఆర్మీ క్రమశిక్షణతో సమాజ సేవలో నడుం బిగించారు. ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి, పరిష్కార మార్గాలను చూపుతున్న ఆయనకు గ్రామస్థులు, స్థానిక నాయకులు మద్దతు తెలుపుతున్నారు. ప్రజా సేవకు కొత్త దిశలో నడుస్తున్న యువ సామాజిక కార్యకర్త ప్రదీప్ రెడ్డి, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తున్నారు.

## బండ్లగూడ జాగీర్‌లో.3712 గజాల పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**






రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలో శనివారం రెండు పార్కులను హైడ్రా కాపాడింది. శనివారం పద్మశ్రీ హిల్స్ కాలనీలోని 2600 గజాల పార్కు స్థలాన్ని రక్షించింది. 1983లో 10 ఎకరాల విస్తీర్ణంలో 230 ప్లాట్లతో లే ఔట్ వేయగా.. ఇందులో 2600ల గజాల స్థలాన్ని పార్కుకోసం కేటాయించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ అధికారులు ఈ పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించి అభివృద్ధి చేయడానికి ప్రయత్నించగా.పక్కనే ల్యాండ్ ఉన్న వారు ఈ స్థలం తనదంటూ అడ్డుకోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. పద్మశ్రీనగర్ కాలనీ నివాసితులు హైడ్రాకు ఇదే విషయాన్ని ఫిర్యాదు చేయగా.. స్థానికి రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కుకు కేటాయించిన స్థలంగా హైడ్రా నిర్ధారించుకుంది. శనివారం పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. ఈ కాలనీకి ఆనుకుని ఉన్న పీ.ఎన్.టీ కాలని లోని డి. బ్లాక్‌లో మరో 1112 గజాల పార్కు స్థలానికి కబ్జాల చెర నుంచి శనివారం విముక్తి కల్పించింది. ఇలా మొత్తం 3712 గజాల పార్కు స్థలాలను కాపాడి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. గతంలో కూడా పీ.అండ్.టీ కాలనీలోని సి, బి బ్లాకుల్లో ఉన్న 4400ల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడిన విషయం విధితమే.

# తెలంగాణ రాష్ట్రములో మరో ప్రాంతీయ పార్టీ మనుగడ కేవలం కల్వకుంట్ల కవిత కే సాధ్యం





డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ (జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)

భారత దేశం లో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు లోనౌతు వచ్చింది, ప్రాచీన కాలంలో పురుషుల తో సమాన స్థాయి కలిగి ఉన్న మహిళలు, మధ్యాయుగం నాటికీ అదమా స్థాయికి అనచబడటం, అనేక మంది సంఘ సంస్కర్తలు తిరిగి వారికీ సమాన హక్కులకోసం పోరాడాల్సిన పరిస్థితి ని కల్పించింది. ఇలా భారత దేశం లో మహిళల చరిత్ర అనేక సంఘటనల సమహారంగా ఉంది. ఆధునిక భారతదేశం లో మహిళలు దేశ రాష్ట్రపతి గా, ప్రధానమంత్రి గా, లోక సభ సభపతి గా, ప్రతిపక్ష నాయకురాలిగా, ముఖ్యమంత్రులుగా అనేక అత్యున్నత పదవులను అధిరోహించారు.

ప్రాచీన భారత దేశం లో కుడా మహిళ ల పైన అనేక అణచివేత ఉన్న సమయం లోకూడా, మహిళ లు విద్య, రాజకీయ, సాహిత్య,మత రంగాలలో రానించారు. రజియా సుల్తాన ఢిల్లీ ని పాలించిన ఏకైక మహిళ చక్రవర్తి, గోండు రాణి దుర్గ వతి పదిహేనెల్లు పాలనా సాగించింది. ఆమె మొఘల్ చక్రవర్తి అయినా అక్బర్ సైన్యాదీపతి, అసఫ్ ఖాన్ తో 1564 లో జరిగిన యూద్ద%శీ% లో ప్రాణాలు కోల్పోయింది. చాంద్ బీబీ అక్బర్ సైన్యాన్ని ఎదుర్కొని అహ్మద్ నగర్ ని రక్షించింది. మరాఠి సామ్రాజ్య నిర్మాత ఛత్రపతి శివాజి తల్లి జిజీయా బాయి గొప్ప పాలకురాలిగా, యోధురాలిగా, మంచి తల్లిగా సమర్ధతను చాటుకున్నారు. నాటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ డల్హౌసి రాజ్యసంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టి వారసులు లేని రాజ్యలను ఆక్రమించాలని చూసినప్పుడు బ్రిటిష్ వారికి వ్యతిరేకం గా 1857 సిపాయిల తిరుగుబాటు చేసిన యోధురాలు ఝాన్సీ లక్ష్మి బాయి కుడా సమర్ధవంతమైన దీర వనిత.

స్వాతంత్ర సంగ్రామం నడుస్తున్న వేళ ఆ పోరాటం లో కూడా అనేక మంది మహిళ లు ముందు వరుసలో ఉండి నాటి స్వాత్రంత్ర ఉద్యమన్ని నడిపించారు. నైట్ ఇంగల్ అఫ్ ఇండియా గా పిలువపడే సరోజినీ నాయుడు గారు, కస్తూరిభ గాంధీ, అని బిసెంట్, విజయలక్ష్మి పండిట్, సుచేత కృపాలని, దుర్గ భాయి దేశ్ ముఖ్ విరంతా కూడా మహిళ లే, ఈ దేశంలో గొప్ప భక్తి ఉద్యమాలను నడిపిన సాదు కవయిత్రి మీరభాయి, అక్క మహాదేవి, రామి జనాభాయి, లాల్ ధేడ్ విరంతా సాహిత్యం భక్తి ఉద్యమాలను నడిపించారు.

ఆధునిక భారతదేశం లో సుమారు 15 యేండ్లు దేశ ప్రధాని గా ఇందిరా గాంధీ పాలనా సాగించారు. ప్రతిభ పాటిల్, మీరకుమారి, సుష్మ స్వరాజ్, మమత బెనర్జీ, మాయ వతి, జయలలిత, షీలా దిక్షిత్, వసుందర రాజే, ద్రౌపతి ముర్మ్ రాజకీయ ల్లో సుస్థిర స్థానాలను పొంది దేశ, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకురాళ్లు.

సరిగ్గా అదే కోవ కు చెందిన వ్యక్తి మన తెలంగాణ ఆడబిడ్డ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు, 2006 లో జాగృతి అనే సంస్థ ను స్థాపించి తెలంగాణ లో ఉన్న అనేక వర్గాల్లో ఉన్న సామాజిక అస్పృష్యతలను, వారి కష్టాలను, సమస్య లను 2006 నుండి 2014 వరకు సుమారు యావత్ తెలంగాణ మొత్తం లక్ష కిలోమీటర్ల మేర పాద యాత్ర చేసి ఆకలింపు చేసుకున్న నాయకురాలు. తెలంగాణ లో మహిళ ల విద్య, రాజకీయ, ఆర్థిక, సామజిక సాధికారత కోసం అనేక రూపాల్లో ఉద్యమించిన నాయకురాలు కవిత, స్వరాష్ట్ర స్వప్నం కోసం మహిళ లు కదిలీతేనే కుటుంబం కదలుతుంది అని, భావించి మహిళల ను పెద్ద ఎత్తున ఉద్యమం లో భాగస్వాములు చేయాలనీ భావించి, నాడు సీమాంధ్రుల పాలనలో ధ్వంసం కవించ పడ్డ మన సంస్కృతి నే ఆయుధం గా మలుచుకున్నారు, బతుకమ్మ పండుగ ను ఎత్తుకొని ఊరు ఊరు తిరుగుతూ కొందరికి మాత్రమే పరిమితం గా ఉన్న బతుకమ్మ ను సబ్బండా వర్గాలకు ప్రతినిద్యం ఉండేలా దళిత వాడాలలో సైతం బతుకమ్మ లు ఆడి సామాజిక దూరలను తరిమి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమనికి మహిళ శక్తిని జత చేసి ఉద్యమనికి ఊపిరులు ఊదారు కవిత

. చిన్న రాష్ట్ర ల ఏర్పాటు తోనే అభివృద్ధి, సంక్షేమం అవుతుంది ఈ దేశం అని చాటి చెప్పిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నాడు అసెంబ్లీ లో పెట్టాలన్న డిమాండ్ తో 48 గంటల దీక్ష కు పూనుకొని అంబేద్కర్ విగ్రహం ని ప్రతిష్టింప చేశారు. ఇలా ఏ అంశం ఎత్తుకున్న పట్టు సదలకుండా వజ్ర సంకల్పం తో ఉండే నాయకురాలు కవిత

ఈ ప్రాంత వనరులను దోచుకుంటున్నారు నీళ్లు, నిధులను, మన నియామకాలను ఎగరేసుక పోతున్న నాటి ఆంధ్ర నాయకులకు కవిత కొరకరాని కొయ్య అయ్యారు. నాడు ఉద్యమం లో ఒక మహిళ అయినా సాగర హారం, మిలియన్ మార్చ్, సడక్ బంద్, అసెబ్లీ ముట్టడి, రైల్ రోఖో, అనేక చారిత్రక ఉద్యమ ఘట్టలకు నాడు సారద్యం వహించి కార్యకర్తలకు ఒక రక్షణ కవచమై నిల్చారు కవిత, రాష్ట్రము సిద్ధించాక 2014 లో నిజామాబాద్ లోక్ సభ బరితో రాజకీయ అరగ్రేటం చేయటం తో కవిత గారు భారీ మెజారిటీ తో గెలవటం కాకుండా నిజామాబాద్ జిల్లాలోని 09 నియోజకవర్గం లలో పార్టీని గెలిపించి నాడు %చీ=% హయం లో జరిగిన చరిత్ర ను తిరగ రాసింది కవిత

. ఎంపీ గా గెలిచాక కూడా రాష్ట్రము వచ్చిన కేంద్ర ప్రభుత్వ వివక్షత వల్ల తెలంగాణ కు అన్యాయం జరుగుతుంటే సహించలేదు, తెలంగాణ ప్రయోజనాలకు ఎక్కడ భంగం కలిగిన తన గళాన్ని పార్లమెంట్ లో ధ్వనింప చేసారు. .నిజామాబాద్ కి పసుపు బోర్డు సాధించటం కోసం అనేక మార్లు ప్రధానితో కేంద్ర ప్రభుత్వం తో కొట్లాడారు, ఈ ప్రాంతాల్లో ఉద్యమాలు జరగటంతో స్కిల్స్ లేక యువత కు ఉద్యోగాలు రాకపోవటం గమనించి ప్రతి పార్లమెంట్ సిగ్మెట్ కి ఒక స్కిల్ సెంటర్ ని తీసుక వచ్చింది వేలాది మంది యువతీ యువకులకు వివిధ కార్పొరేట్ కంపెనీలలో అవకాశాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. రాష్ట్ర విభజన హామీలను విస్మరించిన బీజేపీ ప్రభుత్వం ని పార్లమెంట్ లో చీల్చి చెండాడి తెలంగాణ హక్కులను నిరంతరం కాపాడడానికి కాచుక కూర్చుంది బెస్ట్ పార్లమెంటీరియన్ గా నిరూపించుకుంది. అధికారం లేకపోయినా ఇప్పటికి నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి లో వచ్చే రోగులకు వారి బంధువులకు నిత్యం అన్నదానం చేస్తూ వారి పాలిట అన్న పూర్ణ గా మారింది కవిత. ఆపదలో వెళ్లిన ప్రతి ఒక్కరికి ఆపన్న హస్తం అయి నిలుస్తూ వారి సమస్య లను సావధానంగా వింటూ వారికీ ధైర్యం చెప్పి సమస్య ను పరిష్కరిస్తుంది. అందరిని ఎంత జన సంద్రం ఉన్న విసుగు లేకుండా చిరునవ్వు తో పలకరించే అమ్మ గుణం కవిత ది.

. విటాన్నింటికంటే మెండుగా మిక్కిలి ధైర్యాశీలి, చెయ్యని నేరానికి రాజకీయ ప్రయోజనం పొందటం కోసం అయిదు నెలలు తీహార్ జైల్లో పెడితే కూడా మొక్కవోణీ విశ్వాసం తో ఎదుర్కొని నిలపడ్డ దీర వనిత కవిత, ఏదైనా సమస్య ఎత్తుకుంటే కవిత విజయం సాధించే అంతవరకు వదలదు అనే పేరును అనేక సందర్భల్లో తెలంగాణ సమాజానికి తెలియజేసింది. వజ్ర సంకల్పం మొండి ధైర్యం, పట్టు సడ లించని తెగువ ఇవే కవిత కున్న బలం. ..కెసిఆర్ గారి రాజకీయ వారసత్వం నిలబెట్టగలిగే దమ్ము కవితకు మాత్రమే ఉన్నాదని ప్రజలు నమ్ముతున్నారు అంటే అతిశోయోక్తి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో అధికారం లోకి రావటం కోసం అనేక తప్పుడు సాధ్యం కానీ హామీలను వాగ్దానలను ఇచ్చి ఈ ప్రాంత బిడ్డలను మోసం చేసి మోసం మా నైజం అని నిరూపించుకున్నారు. ప్రభుత్వం అవాలంభిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడుగడుగునా ఎండ గడుతూ కాంగ్రెస్ పార్టీ వెంట పడి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తా ఉన్నారు. గురుకుల పిల్లల మరణాలు, ఆటో కార్మికుల సమస్యలు, ఆగన్ వాడీలు, రేషన్ డీలర్లు, సర్పంచులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, సింగరేణి కార్మికుల సమస్యలు, నిరుద్యోగులు మోర, బిసి బిడ్డలకు ఇచ్చిన 42% రిజర్వేషన్స్ ఇలా అనేక అంశాలను ప్రశ్నిస్తూ పోరాట రూపాలను తీసుకుంటు ఈ రాష్ట్రము లో %దీ=ా% ఉన్న కవిత నే జాగృతి నే ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నట్లుగా ఉన్నది అంటే కవిత పోరాటం ఏ విధంగా ఉన్నదో అర్థం అవుతుంది.

ఈ రాష్ట్రము లో మధ్యాయుగం లాంటి పరిస్థితులు దాపూరించాయా ఏమో స్త్రీ అణచివేత, మహిళా వివక్షత నేడు %దీ=ా% లో స్పష్టంగా కవిత గారి విషయం లోనే కనిపిస్తుంది అనేది సుస్పష్టం. 33% రిజర్వేషన్స్ మహిళా లకు అమలు అయితే రాష్ట్ర రాజకీయాలను శాసించేది మహిళా మనులే, అన్న సత్యం ముందే గ్రహించిన %దీ=ా% లోని కుట్ర దారులు కవిత గారిని అన్యాయంగా అక్రమంగా బలవంతం గా బయటకు పంపించేశారు. పార్టీ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండాలి, చిన్న కార్యకర్తలకు కూడా యాక్సెస్ ఉండాలి కోరటమే కవిత గారు చేసిన నేరం గా కవిత నుండి కనీసం వివరణ కూడా తీసుకోకుండా మహిళా అనే వివక్షతతో కుట్ర పూరితంగా బయటకు పంపించి ఈమె తో ఏమైతది అని వెకిలా నవ్వులు నవ్వుతు శునాకనాధం పొందుతున్నారు కుట్రదారులు.

. ఒక దశలో మల్లన్న లాంటి వ్యక్తి అసభ్య పదాలతో జూగుపసా కరంగా మాట్లాడితే కూడా పార్టీగా ఏ ఒక్క %దీ=ా% నాయకుడు ఖండిచాలే అంటే ఎంతటి కక్ష కవిత పైన కట్టుకున్నారో అర్థం అవ్వాలి. చివరకు ఇంతకు దిగజారిల్లు అంటే మేధావి ముసుగు వేసుకున్న వి ప్రకాష్ సైతం వ్యక్తగత దూషనకు పాల్పడిన పార్టీ ఖండించలేదు ,. %దీ=ా% సోషల్ మీడియా లో సైతం భయకరంగా మహిళ అని కూడా చూడకుండా అసభ్యంగా కవిత గారిని ట్రోల్ చేపించారు అంటే ఎంత కక్ష ఎంత వివక్ష మహిళ నాయకురాలి పైన పెట్టుకున్నారో సమాజం తెలుసుకోవాలి. కెసిఆర్ గారికి తెలియకుండా అవినీతి చేసిన నాయకులని కవిత ప్రశ్నిస్తునదుకు సస్పెండ్ చేస్తారా అన్నది లక్షల్లాది మంది ప్రశ్న. ...కవిత కు కుటుంబం లో నాటి ప్రభుత్వం లో ఎం జరిగిందో కవిత కంటే ఎక్కువ ఎవ్వరికి తెలియదు అందుకే కవిత అంటే కుట్రదారుల వెన్నులో వణుకు పుడుతుంది.

. అందరు ఉహిస్తున్నట్టే కవిత గారు రాజకీయ పార్టీ పెడితే ఆశ మాషిగా పెట్టదు. తొందర పడకుండా అన్ని వర్గాలను కలుస్తు విస్తృత పర్యటనలు చేస్తూ ప్రజా ఉద్యమకారుల మేధావుల అనుభవాలను అభిప్రాయాన్ని తీసుకుంటు జాగ్రత్త గా నిర్ణయం ప్రకటించానున్నారు. సుధీర్ఘ రాజకీయాలను నడిపే విధంగా పార్టీ పెట్ట నున్నారు. .సామాజిక తెలంగాణ ధ్యేయంగా, ఇప్పటి వరకు అసెంబ్లీ గేట్లు కూడా చూడని వర్గాలకు అవకాశాలు కల్పిస్తూ యూవతకు 80% అవకాశాలు కల్పిస్తూ ఉద్యకారులకు పెద్దపిటా వేస్తూ మరో అరుదైనా ప్రాతీయ పార్టీ అవశ్యాకత తెలంగాణ లో రావాల్సి ఉందనేది కవిత చెప్పకనే చెప్పింది. ఇప్పటికే తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా గిరిజనునికి ఇచ్చేసి కవిత గారు ప్రజలకు సాంకేతాలు పంపించారు. ఇదే జరిగితే %దీ=ా% అరవై లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ అని విర్ర విగే పార్టీ 30 లక్షలకు పడిపోదన్న గ్యారెంటీ లేదు.

. ఇదే సందర్భం లో తెలంగాణ లో రెండో ప్రాంతీయ పార్టీ ఉంటే తప్పు ఏంటి అన్న వాదన ఉన్నది, పక్క రాష్ట్రము లో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు ఇలా ఎక్కడ చూసిన ప్రాంతీయ పార్టీలదే హావ ఉన్నది కానీ తెలంగాణ లో మాత్రం ప్రాంతీయ పార్టీ మనుగడ సాధించాలంటే మాత్రం అది కవిత గారికే సాధ్యం ఎందుకంటే విశేషమైన ప్రజా అభిమానం ఉన్న నాయకురాలిగా కవిత కు యువత లో మహిళా ల్లో విపరీతమైన క్రేజ్ ఉన్నది అన్నది నిజం ఇదే జరిగితే తెలంగాణ రాజకీయ ముఖ చిత్రం కవిత చుట్టూ తిరగటం ఖాయం

వ్యాస కర్త
డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్
8886666006

## గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు

### మహబూబాబాద్ టౌన్ పోలీసుల సత్వర చర్య



**మహబూబాబాద్ జై భీమ్ న్యూస్**

పట్టణంలోని నిజాంచెరువు కట్ట సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను మహబూబాబాద్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. టౌన్ ఎస్ఐ మౌనిక తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, స్థానిక నిజాంచెరువు కట్ట వద్ద ఐదుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండటం గమనించారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే సిబ్బంది సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారి పేర్లు లూనావత్ రవీందర్ (తోకబోడు తండా, కురవి మండలం), భూక్య వినోద్ (అయ్యప్ప టెంపుల్ ఏరియా, మహబూబాబాద్), లావుద్య పవన్ (కాకతీయ కాలనీ, మహబూబాబాద్), భూక్య కుమార్ (భవానీనగర్ తండా, మహబూబాబాద్), భూక్య సాయిరాం (జగ్యా తండా, కురవి మండలం)గా వెల్లడయ్యాయి. వీరు విచారణలో, బాదావత్ ప్రశాంత్ అనే వ్యక్తి భద్రాచలం, అరకు ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయి తెచ్చి వారికి విక్రయిస్తాడని తెలిపారు. ప్రశాంత్ వద్ద నుండి కొనుగోలు చేసిన గంజాయిని వీరు తాము సేవించడమే కాకుండా, ఇతరులకు కూడా విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు చెక్ చేయగా, వారి వద్ద నుండి సుమారు రూ.1,27,500 విలువైన రెండున్నర కిలోల గంజాయి, ఒక బైక్, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

**న్యూఢిల్లీ,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబరు11(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

# ఎంగేజ్‌మెంట్..పెళ్లి వార్తలు..అంతా సీక్రెట్



### ఎంగేజ్మెంట్ రింగులతో దర్శనమిస్తున్న రౌడీజంట

వారం రోజులుగా సోషల్ మీడియాను ఓ వార్త కుదిపేస్తోంది. రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్ మెంట్ జరిగిందని.. ఫిబ్రవరిలో పెళ్లి అంటూ ఒకటే రూమర్లు. సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకు ఇదే వైరల్ అవుతోంది. కానీ ఈ జంట మాత్రం సైలెంట్ గా ఉంటుంది. తమకు అసలు ఎంగేజ్ మెంట్ అయిందో లేదో అనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వట్లేదు. ఎలాంటి ఫొటోలు బయటకు రాకుండానే ఈ వార్తలు దేశ వ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సస్పెన్స్‌గా ఉంచుతున్నారో ఎవరికీ అర్థం కావట్లేదు. కనీసం తమ అభిమానుల కోసమైనా.. ఎంగేజ్ మెంట్ గురించి చెప్పొచ్చు కదా. అలా చెప్పకుండా ఎవరి సినిమాల్లో వారు బిజీగా ఉంటున్నారు. ఇన్ని రోజులు ప్రేమ విషయంలో ఎలాగూ సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఇప్పుడు ముఖ్యమైన పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సీక్రెట్. వీళ్లు స్పందించికపోయేసరికి అసలు నిజంగా ఎంగేజ్ మెంట్ జరిగిందా లేదా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. రకరకాల రూమర్లు వస్తున్నాయి. అక్టోబర్ 3న వీరి నిశ్చితార్థం జరిగిందని సన్నిహితులు వెల్లడించినట్లు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా వీరిద్దరూ ఉంగరాలు పెట్టుకొని కనిపించడంతో వీరి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఇటీవల విజయ్ దేవరకొండ పుట్టపర్తి వెళ్లారు. అక్కడ ఆయన చేతికి బంగారపు ఉంగరం కనిపించడంతో అందరూ అది ఎంగేజ్‌మెంట్ రింగ్ అంటూ ఫొటోలు షేర్ చేశారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. తన అప్‌కమింగ్ సినిమా 'థామా'లోని 'నువ్వు నా సొంతమా' పాట గురించి అందులో రాసుకొచ్చారు. అందులో రష్మిక చేతికి వజ్రపు ఉంగరం కనిపించడంతో మరోసారి వీరి ఎంగేజ్‌మెంట్ వార్త వైరల్ అవుతోంది. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్‌హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ప్రస్తుతం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్నారు. ఇందులోనూ రష్మికనే కథానాయికగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

### బిగిబి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.

# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి



తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం.కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

## సిద్దూ సినిమా..ఓ రొమాంటిక్ డ్రామా

### హీరోయిన్ శ్రీనిధిశెట్టి



కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్దుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయోలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM